



హైదరాబాద్ వార్త

# ట్యాంక్ బండ్ పై ఆకట్టుకున్న డ్రోన్ షో

-సందడిగా ఎన్టీఆర్ మార్గ్, సచివాలయ పరిసరాలు
-ముగిసిన ప్రజా పాలన విజయోత్సవాలు







**హైదరాబాద్, డిసెంబరు 9,ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించింది రేవంత్ సర్కార్. ప్రజా విజయోత్సవాల్లో చివరిరోజైన సోమవారం సచివాలయం దగ్గర తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేయడంతోపాటు అనంతరం నిర్వహించిన భారీ డ్రోన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే హుస్సేన్‌సాగర్ చుట్టూ భారీ బాణ సంచా పేల్చి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కోసం ట్యాంక్ బండ్, సెక్రెరియట్ నుండి హెచ్ఎండిఏ గ్రౌండ్స్ వరకు ఏర్పాట్లు చేశారు. హుస్సేన్ సాగర్ చుట్టూ రంగు రంగుల విద్యుత్ దీపాల అలంకరణ ప్రజలను ఆకట్టుకుంది. కళాకారుల సంప్రదాయ కళా నృత్యాల ప్రదర్శనతో పాటు ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ నేతృత్వంలో మ్యూజిక్ ప్రోగ్రాం నిర్వహించారు. దీంతో ట్యాంక్‌బండ్ పరిసరాలు సందర్శకులతో సందడిగా మారాయి. మూడు రోజుల పాటు జరిగిన ప్రజా పాలన విజయోత్సవాలుకు జనం భారీగా తరలి వచ్చారు. డిసెంబర్ 7న మొదలైన ఈవేడుకలు సోమవారం నిర్వహించిన భారీ డ్రోన్ షోతో ముగిసాయి.

## మజీద్‌బండలో క్వారీ గుంతలో దూకి యువకుడు ఆత్మహత్య

**గచ్చిబౌలి, డిసెంబరు 9 ప్రభాతవార్త**

గచ్చిబౌలిలో రెండు రోజుల క్రితం కనిపించకుండాపోయిన యువకుడి మృతదేహం క్వారీ గుంతలో లభించింది. క్వారీ గుంతలో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మజీద్‌బండలో నివాసం ఉంటున్న కన్నేటి దుర్గాప్రసాద్(21) ప్రైవేటు ఉద్యోగం చేస్తుండగా, డ్యూటీ సక్రమంగా చేయడం లేదని గతకొన్ని రోజుల క్రితం ఉద్యోగంలో నుంచి తొలగించారు. దీంతో దుర్గాప్రసాద్‌ను అతని తల్లి మందలించడంతో మనస్థాపానికి గురయ్యాడు. ఈక్రమంలో ఈనెల 7వ తేదీన ఇంట్లో వాళ్లకు చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. దుర్గాప్రసాద్ ఇంటికి రాకపోవడంతో చుట్టుప్రక్కల ప్రాంతాల్లో గాలించిన తండ్రి అప్పారావు సాయంత్రం గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా మజీద్‌బండలోని ఓ క్వారీ గుంతలో మృతదేహం బయటపడినట్లు సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని విచారించగా, దుర్గాప్రసాద్ మృతదేహంగా గుర్తించారు. ఈమేరకు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయిన రోజే దుర్గాప్రసాద్ క్వారీ గుంతలో దూకి ఆత్మహత్య చేసుకొని ఉంటాడని పోలీసులు తెలిపారు. ఈమేరకు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## అప్పుల బాధతో ఆటోడ్రైవర్ ఆత్మహత్య

**గచ్చిబౌలి, డిసెంబరు 9 ప్రభాతవార్త**

అప్పుల బాధ తాళలేక ఓ ఆటో డ్రైవర్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... గోపన్‌పల్లి ఎన్‌టిఆర్ నగర్‌లో నివాసం ఉంటూ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న పత్లావత్ శ్రీను(24)కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. జల్సాల కోసం శ్రీను స్థానికంగా భారీగా అప్పులు చేశాడు. తీసుకున్న అప్పులు తీర్చాలని డబ్బు ఇచ్చిన వారు ఒత్తిడి చేయడంతో ఆదివారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తాను నివాసం ఉంటున్న గదిలో ఉన్న ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం కుటుంబ సభ్యులు గమనించి గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు శ్రీను మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## అపోలో ఫార్మసీలో రూ.2లక్షల చోరీ

**గచ్చిబౌలి, డిసెంబరు 9 ప్రభాతవార్త :** అపోలో ఫార్మసీలో గుర్తు తెలియని దుండగులు 2లక్షల రూపాయలను చోరీ చేసిన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... గచ్చిబౌలి టెలికాంనగర్‌లో ఉన్న అపోలో ఫార్మసీకి ఉన్న కిటికీని ఆదివారం అర్థరాత్రి గుర్తు తెలియని దుండగులు తొలగించి లోపలికి ప్రవేశించారు. ఫార్మసీ క్యాష్ కౌంటర్‌లో ఉన్న 2 లక్షల నగదును తీసుకొని అక్కడి నుంచి ఉడాయించారు. సోమవారం ఉదయం చోరీ విషయాన్ని గమనించిన నిర్వాహకులు రాయదుర్గం పోలీసులను ఆశ్రయించగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత ఈ చోరీ జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఈమేరకు పరిసర ప్రాంతాల్లోని సిసి కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

**వనస్థలిపురం. డిసెంబరు.9.ప్రభాతవార్త :** గంజాయిని తరలిస్తున్న వ్యక్తి ని వనస్థలిపురం పోలీసులు మాటువేసి పట్టుకుని 10 కిలోల గంజాయితో పాటు స్కోడా కారు ను అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఎస్.ఐ. రవి తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం కు చెందిన రాజు 10 కిలోల ఎండు గంజాయి ని తీసుకుని ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా నగరానికి వస్తున్నాడు. వనస్థలిపురం హైకోర్టు కాలానికి చెందిన చలసాని సాయి కృష్ణ (35) స్కోడా కారు లో ఇంజపురం వద్ద కారు ఆపుకొని ఉండగా ,రాజు గంజాయి తో వచ్చి 10కిలోల గంజాయిని సాయి కృష్ణకు అందజేసాడు,విశ్వసనీయ సమాచారం మేరకు వనస్థలిపురం ఎస్. ఐ. రవి ,మహేశ్వరం ఎస్. ఓ. టి.పోలీసులు తో కలిసి గంజాయి తరలిస్తున్న సాయి కృష్ణ ను అదుపులోకి తీసుకున్నారు. కాగా రాజు పరారైనట్లు పోలీసులు తెలిపారు. గంజాయి తో పాటు సాయి కృష్ణ ను అరెస్ట్ చేసి రిమాండు కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# న్యూఇయర్‌పై డ్రగ్స్‌ముఠా కన్ను..!

-అప్రమత్తమైన పోలీసులు,ఎక్సైజ్ అధికారులు -ముఠాలను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు

**హైదరాబాద్,డిసెంబరు 9,ప్రభాతావర్త:**
ఈఏడాది మరికొద్ది రోజుల్లో ముగియనుండటంతో న్యూఇయర్ హడావిడి మొదలైంది.అందుకు అనుగుణంగా వ్యాపారులు తదితరులు ఏర్పాట్ల లో నిమగ్నమైపోయారు. నూతన సంవత్సరం సందర భంగా డ్రగ్స్ విక్రయదారు లు కూడా సిద్దమౌతున్నారు. ప్రతియేటా న్యూఇయర్ వేడుకలకు నగరంలో భారీగా డ్రగ్స్ సరఫరా అవుతుందని గుర్తించిన పోలీసులు దానిని అడ్డ కునే ప్రయత్నాలు ప్రారంభించారు. కార్పోరేట్ హంగులతో దూసుకెళ్తున్న నగరం లో డ్రగ్స్ కల్చర్ మాత్రం రోజురోజుకూ పెరుగుతుంది. పోలీసులు నింది తులను అరెస్ట్ చేసి పెద్దమొత్తంలో మాదకద్రవ్యాలు స్వాదీనం చేసుకునాన సరఫరా దారులు మాత్రం వెనకడుగు వేయడం లేదు. విద్యార్థులను టార్గె ట్ చేయడంతోపాటు మసాజ్ సెంటర్లు, పబ్‌లు, బార్‌లలో యథేచ్ఛగా విక్ర యాలు సాగుతున్నాయి. నార్కోటిక్, డ్రగ్స్ విభాగాలు, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ పోలీసులు అప్పుడప్పుడు ఒకరిద్దరిని పట్టుకున్నప్పటికీ డ్రగ్స్ సరఫరాను పూర్తిగా అదుపు చేయలేకపోతున్నారు. పోలీసుల నిఘాకు చిక్కకుండా తమ నెట్‌వర్క్‌ను పెంచుకున్న సరఫరా దారులు ఆఫ్రికాలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థి వీసాపై వస్తూ ఈదందాను ఇక్కడ విస్తరిస్తున్నారు. ముఖ్యంగా ఈముఠాలు సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. కోడ్ భాషలోప్రచారం చేస్తూ ఎవరికి అనుమానం రాకుండా తమపని కానిచ్చేస్తున్నారు. డిగ్రీ ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులను గుర్తించి వారితో పరిచయం పెంచుకుంటున్నారు. మత్తు ముందు గురించి కోడ్‌భాషల ద్వారా వారికి వివరిస్తూ దందా ప్రారంభిస్తున్నారు. గతంతో రిస్క్‌తీసుకోకుండా పరిచయం ఉన్నవారు,స్నేహితులద్వారానే డ్రగ్స్ విక్రయించేవారు. క్రమేణా దందాను పెంచాలనే ఆలోచనతో వ్యాపారులు కొత్త పంథాను ఎంచుకున్నారు. వివిధ మాధ్యమాల ద్వారా విద్యార్థుల ఫోన్ నెంబర్లు,సోషల్ మీడియా అకౌంట్లను సేకరించివారికి డ్రగ్స్ రుచి చూపించే ప్రయత్నాలు చేస్తున్నారు.

**కోడ్ భాషలో..**

ప్రతియోటా నమోదవుతున్న కేసుల ఆధారంగా డ్రగ్స్ సరఫరా విపరీతంగా పెరిగిపోయిందని గుర్తించిన పోలీసులు ఈదందాకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని వివిద రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. రెండేళ్లుగా పలువురిని అరెస్ట్ చేసి కోట్ల రూపాయల విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడంతో సరఫరాదారులు పంతా మార్చారు. సోషల్‌మీడియా ద్వారా వ్యవహారం సాగిస్తూ అనుమానం రాకుండా వివిధ పేర్లతో కోడ్‌భాషల్ ఎవరికి కావాలి..ఎంతమోతాదు..ఎక్కడికి డెలివరీ చేయాలనే అంశాలన్నింటినీ కోడ్‌లోనే కొనసాగిస్తున్నారు. హైదరాబాద్‌లో చిన్నచిన్న ఏజెంట్లతో సరఫరా సాగిస్తుండగా పెద్దపెద్దడీలర్లు, ఢిల్లీ,ముంబై,బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న



ఆధారాలు గతంలో పోలీసులకు లభించాయి.

**ప్రత్యేక బృందాలు...**

న్యూఇయర్ నేపథ్యంలో డ్రగ్స్,గంజాయి ముఠాలను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎక్సైజ్‌శాఖ అధికారులు వెల్లడించారు. కొత్తసంవత్సర వేడుకలు సజావుగా సాగేందుకు అన్నిచర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకు ప్రత్యేకంగా టీంల ఏర్పాటు చేయడంతోపాటు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈవెంట్ నిర్వాహకులుకానీ,బార్లు,రెస్టారెంట్లలో డ్రగ్స్‌సరఫరా చేసినట్లు తెలిస్తే

## ఇండ్లు కోల్పోయి రోడ్డున పడ్డాం.. మాకు న్యాయం చేయండి

-ప్రభుత్వానికి స్వామి వివేకానంద బస్తీ వాసుల విజ్ఞప్తి



ప్రెస్‌క్లబ్‌లో తమ నివాస పత్రాలు చూపుతున్న బస్తీవాసులు

**హైదరాబాద్, డిసెంబరు 9,ప్రభాతవార్త:**
ఇండ్లు కోల్పోయి రోడ్డున పడ్డ తమను ప్రభుత్వమే ఆదుకోవాలని స్వామివివేకానంద బస్తీ వాసులు సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసినవ విలేకరుల సమావేశంలో బస్తీ వాసులు ఎంబి కృష్ణ, జ్ఞానేశ్వర్, ఆనంద్ రావు, వసంత్‌కుమార్, సువర్ణ, పద్మావతి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానంద బస్తీలో 19 దళిత కుటుంబాలు 70ఏళ్లుగా నివాసం ఉంటున్నాయన్నారు.అయితే ఈఏడాది జనవరి 29న రోడ్డు విస్తరణ పేరుతో ఆన్యాయంగా అధికారులు తమ ఇళ్లను కూల్చివేశారన్నారు. ఈవిషయంపై హైకోర్టులో కేసు నడుస్తుందన్నారు. ఉన్న ఒక్కఇంటిని కోల్పోయి రోడ్డున పడ్డ తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మైనార్టీల సంక్షేమం కోసం పాటు పడుతున్న ప్రభుత్వం



హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ సమీర్ వలీ వుల్లా రజా అలీ మీర్జాకు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**చార్మినార్,డిసెంబరు 9 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నదని హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ సమీర్ వలీ వుల్లా అన్నారు.పాతబస్తీ దారుషిఫా బాల్‌శెట్టి ఖేత్ ప్రాంతంలో జరిగిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో ఆయన పాల్గొన్నారు.హైదరాబాద్ డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బాల్‌శెట్టి ప్రాంతానికి చెందిన రజా అలీ మీర్జాకు ఆయన నియామక పత్రం అందజేశారు.డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రజా అలీ మీర్జా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్.రియాజ్, హైదరాబాద్ జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ అర్షాద్ షేక్,కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్,అస్గర్‌అలీ బేగ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ప్రజావాణికి 118 ఫిర్యాదులు

**హైదరాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**
జీహెచ్ఎంసి వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 118 ఫిర్యాదులు వచ్చాయి. హెడ్ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్లు పాల్గొని పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 2 విన్నపాలు రాగా, పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపించడం జరిగింది. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 52 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 22, ఎఫ్.ఎ సెక్షన్ 12, ట్యాక్స్ సెక్షన్ 8, ఇంజనీరింగ్ 3, వెటర్నరీ సెక్షన్, శానిటేషన్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ 2 చొప్పున, స్పోర్ట్స్ సెక్షన్ కు ఒకటి చొప్పున విన్నపాలు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని



అర్జీలను స్వీకరిస్తున్న అడిషనల్ కమిషనర్లు శివకుమార్‌నాయుడు, రఘు ప్రసాద్ తదితరులు

ఆరు జోన్లలో మొత్తం 66 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 36, ఎల్బీనగర్ జోన్ లో 10, సికింద్రాబాద్ జోన్ లో 8, శేరిలింగంపల్లి జోన్ లో 2, ఖైరతాబాద్ జోన్ లో 4, చార్మినార్ జోన్ లో 6 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, సత్యనారాయణ, రఘు ప్రసాద్, సుభద్ర దేవి, సిసిపి శ్రీనివాస్, అడిషనల్ సిసిపి గంగాధర్, వాటర్ వర్క్స్ జి ఎం సాయి రమణ, హౌసింగ్ యస్ ఈ పీ వీ రమణ రాజేశ్వర్ రావు ఆయా విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణకు పాల్పడిన ఇద్దరు రిమాండ్

-నేరాల అదుపుకు ప్రజలంతా సహకరించాలి : ఇన్‌స్పెక్టర్

**నార్సింగి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** ఇతరులకు చెందిన స్థలాన్ని అక్రమంగా లాక్కోవలని చూసిన ఇద్దరు వ్యక్తులను నార్సింగి పోలీసులు సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ హరి కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గండిపేట మండలం గంధంగూడకు చెందిన హరీష్‌గౌడ్ (32), హైదర్షాకోట్‌కు చెందిన రాంప్రసాద్(52)లు తమ సహచరులతో కలిసి వచ్చి ఆదివారం గండిపేట మండలం గంధంగూడ వద్ద ఉన్న ఎపిడి ఫంక్షన్‌హాల్‌ను జేసీబీలతో కూల్చి వేయించారు. ఈ ఫంక్షన్‌హాల్ అద్దెదారులను, వాచ్‌మెన్‌ను బెదిరించి పక్కకు తోసి, బలవంతంగా ఈ స్థలంను కబ్జా చేసేందుకు యత్నించారు. దీంతో బాధితురాలు అహల్యసింగ్ తనకు న్యాయం చేయాలంటూ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు హరీష్‌గౌడ్, రాంప్రసాద్‌లపై 1783/2024 యు/ఎస్ 308(5), 324(4), 329(4) ఆర్/డబ్ల్యు, 61(2) బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు పెట్టి రిమాండ్‌కు తరలించారు. వీరితో పాటు ఈ ఫంక్షన్‌హాల్ కూల్చివేతకు సహకరించిన వీరి అనుచరులను గుర్తిస్తున్నామని, త్వరలోనే వారిపై కూడా కేసులు పెడ్తామని పోలీసులు తెలిపారు.

**అన్ని రకాల నేరాలపై కఠినంగా వ్యవహరిస్తున్నాము : ఇన్‌స్పెక్టర్**

నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో నేరాల అదుపుకు కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు. భూ సంబంధిత నేరాలు, దౌర్జన్యాలు, దోపిడీలు, దొంగతనాలు, హత్యల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతియుత సమాజ స్థాపనకు, అన్ని వర్గాల పర్వదినాలు శాంతియుత వాతావరణంలో జరిగేందుకు మతపెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాలను భాగస్వాములను చేస్తున్నామన్నారు. కావాలని, ఉద్దేశపూర్వకంగా భూకబ్జాలు, హత్యలకు తెగబడితే... అలాంటి వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని వివరించారు. ప్రజలందరూ యూనిఫాం లేని పోలీసులేనని, ప్రజల సహకారం ఉంటేనే పోలీసుల పని సులువు అవుతుందన్నారు. రూ.కోటి పెట్టి ఇళ్లు కొంటున్న ప్రజలు కేవలం రూ.20.వేలు పెట్టి సీసీ కెమెరాలు పెట్టుకునేందుకు ముందుకు రావడం లేదని, సీసీ కెమెరాల ఏర్పాటుపై కాలనీలు, బస్తీలలో నిరంతరం అవగాహన పెంచుతున్నామన్నారు. ఎక్కడ సిసి కెమెరాలు ఉంటాయో అక్కడ నేరాలు గణనీయంగా తగ్గాయని, ఒక్కో సిసి కెమెరా 100.మంది పోలీసులతో సమానంగా నిఘా ఉంచుతుందని, 24.గంటల పాటు నిఘా కొనసాగుతుందన్నారు. ప్రతీ ఇంట్లో సీసీ కెమె రాలు తప్పకుండా పెట్టుకోవాలని, అలాగే ప్రధాన కూడళ్ల వద్ద కూడా ఏర్పాటు చేయిస్తున్నామని వివరించారు.

## టిడిపిలోకి నేతలు తరలిరావటం శుభపరిణామం

**-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా**

**ముషీరాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినాయకుడు, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి, ఆకర్షితులై వివిధ పార్టీల నేతలు టీడీపీలోకి తరలి రావటం శుభపరిణామమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ముషీరాబాద్ నియోజకవర్గ నాయకుడు శేఖర్ గంగపుత్ర తన అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం సాయిబాబా మాట్లాడుతూ టీడీపీకి తెలంగాణలో పూర్వ వైభవం త్వరలోనే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.బాలరాజ్‌గౌడ్, బి.వై.శ్రీకాంత్, శేఖర్ గంగపుత్ర అనుచరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం



కాచిగూడలో మంచినీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త**

అంబర్‌పేట నియోజకవర్గంలో మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకొన్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్‌తో కలిసి కాచిగూడ డివిజన్ పరిధిలోని నింబోలిఅడ్డ, డాక్టర్ రామకృష్ణ హాస్పటల్ లైన్ నుండి పాపనలల్ బల్డింగ్ వరకూ జరగబోయే మంచినీటి పైప్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ పైప్‌లైన్‌కు సుమారు 12 లక్షల రూపాయల చేపడుతున్నారు. అంతకుముందు స్థానిక బస్తీలో ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాటర్ వర్క్స్ అధికారులు కృష్ణ,ఎఇ భావన,రమేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓం ప్రకాష్ యాదవ్ గారు, బాబ్జి , బబ్లు , శ్రీకాంత్ , ప్రతిభ గారు తదితరులు పాల్గొన్నారు

### మల్లాపూర్ బెథెస్డా చర్చ్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**నాచారం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మల్లాపూర్ డివిజన్‌లో గల బెథెస్డా హౌజ్ ఆఫ్ ప్రేయర్ ఆధ్వర్యంలో సెమి క్రిస్మల్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గొస్పెల్ మీటింగ్ హాల్లో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, , స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హాజరై క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చర్చ్ ప్రతినిధులు వారికి పుష్పగుచ్చాన్ని అందజేసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎబినేజర్,బీదర్ దేవదాసు,జాషువా , స్థానిక నాయకులు ఆర్.ఆర్. ప్రవీణ్ , శ్రీనివాస్ రావు రావపోలు శ్రీనివాస్,యాధి పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియానే

**ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి**



కేక్ కట్ చేస్తున్న పిడమర్తి రవి

**ముషీరాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం కోసం జరుగుతున్న బలిదానాలు చూసి, చలించిపోయి, పార్టీకి ఇబ్బంది అయినా యవతను కాపాడుకోవటమే ముఖ్యమని భావించి, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన త్యాగశీలి సోనియాగాంధీ అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి కొనియాడారు. సోమవారం బషీర్‌బాగ్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్‌రావ్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒక్కలగడ్డ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పిడమర్తి రవి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కటింగ్ చేసి, మాట్లాడుతూ మేమంతా విద్యార్థి నాయకులుగా ఉండి, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున కొనసాగిస్తున్న సమయంలో సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన వెంటనే ఉద్యమాన్ని విరమింపచేశామని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన పది సంవత్సరాలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం, కాంగ్రెస్ ప్రజా పాలనలో సోనియమ్మ జన్మదిన వేడుకలు చేసుకోవటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాలు ఎంతో ఆనందంగా ఉన్నారని, వారి ఆర్థిక పరిస్థితులు చక్కదిద్దేందుకు రేవంత్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని, అందుకు సోనియమ్మ సహకారం ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మెర స్టాలిన్, ఎండి రహీం, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు నంద్రు నరసింహ, బోరెల్లి సురేష్, నక్క మహేష్, చందర్ నాయక్, రింగు రాంబాబు, దేవరకొండ నరేష్, జోగు గణేష్, రాజు, మీసాల మహేష్, కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో దోమల బెడద తగ్గించాలని వినతి



మణికొండలోని అల్కాపూర్, వెంకటేశ్వరకాలనీల్లో దోమల బెడదను తగ్గించాలని కోరుతూ మున్సిపల్ సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న స్థానికులు.

**నార్సింగి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్, వెంకటేశ్వర కాలనీలలో దోమల బెడద తీవ్రంగా ఉందని, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సీతారాం ధూళిపాళ్ల మాట్లాడుతూ మణికొండ మున్సిపల్ అధికారుల అలసత్వం వల్ల దోమలు విపరీతంగా పెరిగాయని, ప్రజలు దోమ కాటుకు గురై అంటు వ్యాధులతో అల్లాడుతున్నారన్నారు. అనేకమార్లు స్థానికులు ఈ దోమల సమస్యను పరిష్కరించాలని కోరినా స్పందించలేదని మా దృష్టికి తీసుకు వచ్చారని, ప్రజల పక్షాన మేము పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పుప్పాలగూడ, నెక్నాంపూర్, అల్కాపూర్, వెంకటేశ్వర కాలనీల్లో పలువురు ప్రజలు విష జ్వరాలపాలయ్యారని వివరించారు. మున్సిపల్ అధికారులు త్వరలోనే ఈ సమస్యపై స్పందించి దోమల నివారణకు పూనుకోవాలని లేదంటే ఆల్ కాలనీస్ ప్రజలందరితో కలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావ్, ఏర్పుల శ్రీకాంత్, షేక్ ఆరిఫ్, యాలాల కిరణ్, బొడ్డు శ్రీధర్, సుమ, ప్రసాద్, అష్ఫక్ అలీ, కుమార్, అహ్మద్, షమీం, సాయి తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ 4వ వార్డులో సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆర్టీసి మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి తదితరులు



సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నర్సా రెడ్డి భూపతిరెడ్డి



కేక్ కట్‌చేస్తున్న ఆదం సంతోష్‌కుమార్



ఆశ్రిత రెయిన్‌బో హోంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్



బేగంపేట లో సోనియాగాంధీ జన్మదినోత్స వంలో పాల్గొన్న విశాల్‌సుధాం, రమేష్ తదితరులు.



చందానగర్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జగదీశ్వర్‌గౌడ్, ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్ జైపాల్ తదితరులు

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**వెస్ట్ మారేడ్‌పల్లిలో**

**కంటోన్మెంట్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆర్టీసి మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి తెలిపారు. సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం 4వ వార్డు వెస్ట్ మారేడ్‌పల్లిలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత లు అయూబ్ ఖాన్, గజ్వెల్ భరత్, నాగిరెడ్డిలు పాల్గొన్నారు.

**పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేత మోహన్**

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం అడ్డగుట్ట డివిజన్‌లలోని నార్త్‌లాలాగూడలో కాంగ్రెస్ ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్ ఆధ్వర్యంలో వృద్ధులకు, మహిళలకు, పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసి బర్త్‌డే కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్ యాదవ్ పాల్గొన్నారు.

**దేవేందర్ నగర్‌లో**

**జీడిమెట్ల, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా 125 డివిజన్ దేవేందర్ నగర్‌లో ప్రజా పరిపాలన దినోత్సవం కార్యక్రమం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కేఎం ట్రస్ట్ వ్యవస్థాపకులు కూన శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి 126 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, అరుణ్ కుమార్, చంద్రకళ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**కొంపల్లిలో..**

**కొంపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లు శ్రీవిద్య ప్రశాంత్ గౌడ్, సరిత శివకుమార్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, సీనియర్ నాయకులు శివకుమార్ గౌడ్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు రేణుకా అశోక్ రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, కొంపల్లి మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చల్లా లతా గోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవి శివాజీ, కొంపల్లి ఫిషర్మన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్, సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, మొవ్వ లోకేష్, కొంపల్లి మున్సిపాలిటీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బౌద్ధనగర్ డివిజన్ లో...**

**సికింద్రాబాద్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** వారాసిగూగ చౌరస్తాలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నేతలు ఘనంగా జరిపారు. సోమవారం మధ్యాహ్నం బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని కెక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు షకీల్‌ఖాన్, సందీప్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

**పాతబస్తీలో...**

**చార్మినార్,డిసెంబరు 9 ప్రభాతవార్త :** పాతనగరంలోని పలు ప్రాంతాలలో సోమవారం సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.దూద్‌బౌలిలోని ఆశ్రిత రెయిన్‌బో హోంలో జరిగిన కార్యక్రమంలో బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ కేక్ కట్ చేసి బాలికలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాను చందర్ యాదవ్,శ్రీ కాంత్, రామకృష్ణ,సుమంత్,సూరి శెట్టిలు పాల్గొన్నారు.

**చార్మినార్ వద్ద పండ్లు పంపిణీ**

రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద సోమవారం సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాతబస్తీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్య లాల్,జి.ఆనంద్, ముజాహిద్ హుస్సేన్,బి.వెంకటేష్ ముదిరాజ్,ఓం ప్రకాష్ శర్మ, ముజీబుల్లా షరీఫ్,పులిపాటి రాజేష్ కుమార్,ఆర్.అశోక్ రెడ్డి,శ్యాంరావు ముదిరాజ్,అబేద్ అలీ,పప్పు శ్యాంకుమార్, హమేర్ అలీ,మూస కాశింతో పాటు పాతబస్తీకి చెందిన పలువురు పాల్గొన్నారు

**బేగంపేటలో**

**బేగంపేట డిశంబరు 9,ప్రభాతవార్త :** బేగంపేట లో కాంగ్రెస్ పార్టీ అదినేత్రి సోనియా గాంధీ జన్మదినోత్స వ వేడుకలు ఘనంగా జరిగాయి.ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలోని పార్టీ కార్యాలయంలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాల్ సుధాం మాట్లాడుతూ తెలంగాణా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు విశాల్‌సుధాం నోటు పుస్తకాలను పంపిణీ చేసారు.ఈ వేడుకలలో కాంగ్రెస్ నాయకులు రాజేందర్,నసీరుద్దీన్(అడ్డూ),అరుణ్,చిరంజీవులు,కృష్ణ,బబ్లూ,జగదీష్,మనోజ్,భరత్,తస్లీమ్,తదితరులు పాల్గొన్నారు.

**చందానగర్‌లో**

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ఎవరెన్ని అడ్డంకులు పెట్టినప్పటికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ తల్లి సోనియాగాంధీ చేసిన త్యాగం అనితరసాధ్యమని శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ కొనియాడారు. సోనియాగాంధీ జన్మదినాన్ని చందానగర్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎంబీసీ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ జెరిపేటి జైపాల్‌తో కలిసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్ కేక్‌కట్‌చేసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, జెరిపేటి రాంచందర్,రఘుపతిరెడ్డి,ఉరిటి వెంకట్రావు, వీరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్,లింగంపల్లి అధ్యక్షులు మహ్మద్ జహంగీర్, అల్విన్‌కాలనీ డివిజన్ అధ్యక్షులు మరేలా శ్రీనివాస్, గఫూర్, విష్ణువర్ధన్‌రెడ్డి,కట్ట శేఖర్‌రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి,మహిళా నాయకులు పార్వతి, తన్వీర్, జయ,శాంత,లలిత,పద్మ, విజయలక్ష్మీ, ప్రియదర్శిని, మైనార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఆస్రా నేషనల్ సమ్మిట్ 2024ను జయప్రదం చేయండి : మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు

**ముషీరాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** ఈనెల 15వ తేదీ బెంగుళూరులో జరగబోతున్న ఆస్రా 6వ నేషనల్ సమ్మిట్‌లో న్యాయవాదులు, వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ అండ్ అవేర్‌నెస్ (ఆస్రా) జాతీయ సదస్సు పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావ్ మాట్లాడుతూ కంజ్యూమర్ ఫోరం ద్వారా అనేక మంది బాధితులు న్యాయం పొందుతున్నారని, వినియోగదారులందరికీ దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆస్రా వ్యవస్థాపకులు హబీబ్ సుల్తాన్ మాట్లాడుతూ 2016లో తెలంగాణలో ప్రారంభమయిన ఆస్రా నేడు వెయ్యి మందికి పైగా సభ్యులను కలిగి, 9 రాష్ట్రాలలో సేవలు అందిస్తోందని తెలిపారు. వినియోగదారులు అనేక మందికి దీనిపై అవగాహన లేకపోవటం వల్ల ఎంతో నష్టపోతున్నారని, ఆస్రా ఎటువంటి లాభాపేక్ష లేకుండా, కేవలం వినియోగదారులకు న్యాయం



ఆస్రా 6వ నేషనల్ సమ్మిట్ 2024 పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు తదితరులు

చేయటం కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ జాతీయ సదస్సుకు అడ్వకేట్స్, నాన్ అడ్వకేట్స్ అందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ ఆవిష్కరణ సభలో ఆస్రా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్‌గుప్తా, సీనియర్ అడ్వకేట్స్ హరి కుమార్, శివకుమార్, కీర్తి, శిరీష, పీఆర్‌ఓ ప్రశాంత్, సభ్యులు సుమన్, కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పోరాటం

**-ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కందుకూరి శ్రీనివాస్**

**హైదరాబాద్, డిసెంబరు 9,ప్రభాతవార్త:** విద్యుత్‌శాఖలో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవడానికి కాంట్రాక్టర్లందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కందుకూరి శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు సోమవారం బేగంపేట్‌లోని టూరిజం ప్లాజాలో అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కందుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈసమావేశంలో ముఖ్యంగా కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గూర్చి చర్చించడం జరిగిందన్నారు. ఇటీవల వెండర్ వర్క్స్ ఆర్డర్లు తాత్కాలికంగా ఉపశమనం దొరికినా ముందు ముందు వెండర్ రిజిస్ట్రేషన్ అందరూ చేయించుకోవాలని కోరారు. కొన్ని పరిమితులతో వెండర్ రిజిస్ట్రేషన్ క్లాస్1, క్లాస్2, ఇవ్వడానికి డిపార్ట్‌మెంట్ చొరవ చూపుతుందన్నారు. అలాగే స్టోర్‌లలో మెటీరియల్ కొరత



సమావేశంలో పాల్గొన్న కందుకూరి శ్రీనివాస్, మద్దూరి వెంకటేష్, నక్కాయాదగిరి తదితరులు

లేకుండా సిఎండీతో మాట్లాడుదామని జనరల్ సెక్రటరీ మద్దూరి వెంకటేష్ చెప్పుకొచ్చారు. ఏదైనా సమస్య ఉంటే స్టేట్ కమిటీతో చర్చించాలని లైసెన్స్‌బోర్డు మాజీ సభ్యులు నక్కాయాదగిరి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జి.నాగయ్య, ఏ.మహేందర్, జీవన్‌రెడ్డి, గాడిగ సత్యనారాయణ, మహేష్‌రెడ్డి, రాజు మహారాజు, వేణుగోపాల్‌రెడ్డి, నామని వెంకటేష్, ప్రదీప్ కనకాచారి, సుబ్బారావు, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్యనగర్ పార్కు స్థలాన్ని కాపాడాలని జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు

**-హైకోర్టులో కేసు ఉండగా నకిలీ డాక్యుమెంట్లతో పార్కు కబ్జా : కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి**

**గచ్చిబౌలి, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోట్లాది రూపాయల విలువైన అంజయ్యనగర్ పార్కు స్థలాన్ని కబ్జాకు గురికాకుండా కాపాడాలని కోరుతూ, కబ్జాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ జనం కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్‌కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జనంకోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి సర్వే నెంబర్లు 134,135,136లలో గల అంజయ్యనగర్ బస్తీలో 1.20 ఎకరాల పార్కు స్థలం ఉందన్నారు. ఈ పార్కు స్థలంపై కొంతమంది కన్నేసి కబ్జా చేసేందుకు యత్నించారని, అంజయ్యనగర్‌కే చెందిన ఓ వ్యక్తి 2013లో హైకోర్టులో నెంబరు 36920/2013 రిట్ పిటీషన్ వేశారని తెలిపారు. సదరు కేసు హైకోర్టులో ప్రస్తుతం విచారణలో ఉందని, కానీ కేసు వేసిన వ్యక్తి కుమారుడు బిల్డర్ అవతారం ఎత్తి పార్కు స్థలాన్ని కబ్జా చేస్తున్నాడని వాపోయారు. కోట్లాది రూపాయల విలువైన పార్కు స్థలానికి నకిలీ పట్టాలు సృష్టించి, వాటి ద్వారా దొంగ రిజిస్ట్రేషన్లను చేయించుకున్నారని అన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులకు భారీ ఎత్తున ముడుపులు ముట్టజెప్పి నకిలీ డాక్యుమెంట్లతో భవన నిర్మాణ అనుమతులు తీసుకొని పార్కును యదేచ్ఛగా కబ్జా చేస్తున్నారని వాపోయారు. ఈ విషయమై జనంకోసం స్వచ్ఛంద సంస్థ జీహెచ్‌ఎంసీ అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసినా అధికారుల నుంచి సరైన స్పందన లేదన్నారు. ఓ వైపు స్థానికులు, జనంకోసం పిర్యాదులు చేస్తున్నా, అక్రమార్కులు మాత్రం పార్కు స్థలంలో యదేచ్ఛగా నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారని వాపోయారు. ఈ విషయమై జీహెచ్‌ఎంసీ జోనల్ కమీషనర్ కిందిస్థాయి అధికారులను పార్కును కాపాడాలని ఆదేశిస్తే, డిప్యూటీ కమీషనర్ మాత్రం ఏసిపిని పార్కు స్థలంలో చేపడుతున్న నిర్మాణాలను నిలిపివేయాలని ఆదేశిస్తున్నారని, కానీ ఏసిపి మాత్రం జీహెచ్‌ఎంసీ ఇచ్చిన అనుమతికి మించి నిర్మాణాలు చేయకుండా చూడాలని జోనల్ కమీషనర్ ఆదేశించారని చెప్పన్నాడని చెప్పడం అధికారుల్లో ఉన్న నిర్లక్ష్యాన్ని తేటతెల్లం చేస్తుందన్నారు. ప్రజలకు ఉపయోగపడే పార్కును కాపాడడంలో అధికారులకు ఉన్న చిత్తశుద్ధిని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని, శేరిలింగంపల్లి జీహెచ్‌ఎంసీ అధికారుల తీరు ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. 2013లోనే శేరిలింగంపల్లి తాహశీల్దార్ సదరు స్థలంలో పార్కు స్థలం అంటూ బోర్డులు పెట్టారని, పార్కు స్థలాన్ని కాపాడాలని అఫిడవిట్‌లో నాటి తాహశీల్దార్ సూచించారన్నారు. గతంలో జీహెచ్‌ఎంసీ అధికారులు సైతం ఈ స్థలాన్ని కాపాడేందుకు బోర్డులు ఏర్పాటు చేసి రక్షించారని, కానీ ప్రస్తుతం ఉన్న అధికారులు అక్రమార్కులకు వంతపాడుతూ కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జాదారులకు కట్టబెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కు స్థలాన్ని కాపాడాలని, కాబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ సిపికి పిర్యాదు చేస్తున్న కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి

## అయ్యప్ప పూజా పుస్తకాల పంపిణీ



అయ్యప్ప పూజ విధానం పుస్తకాలను స్వాములకు పంపిణీ చేస్తున్న దూసరి శ్రీనివాస్‌గౌడ్ గురుస్వామి, దూసరి వెంకటేష్‌గౌడ్ గురుస్వామి తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త**

అయ్యప్ప స్వాముల పూజ విధానం వివరించే పుస్తకాలను గురుస్వామి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్, గురుస్వామి దూసరి వెంకటేష్‌గౌడ్‌లు అయ్యప్ప స్వాములకు పంపిణీ చేశారు. సోమవారం బాగ్‌అంబర్‌పేటలోని గురువాయర్ అయ్యప్ప దేవాలయంలో తాను సొంతంగా ముద్రించిన పూజా పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. అంతకు ముందు ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గురుస్వాములు సుధగాని లక్ష్మణ్ గౌడ్, సతీష్‌ముదిరాజ్, తిరుపతి గుప్తా, రాజు, వెంకటేష్, కనకయ్య, కుమారస్వామి, అశోక్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని సరైన దారిలో నడిపించే బాధ్యత న్యాయ వ్యవస్థ పైనే ఉంది



పట్టాలు ప్రధానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి డిసెంబర్ 9,ప్రభాతవార్త :**

సమాజాన్ని సరైన దారిలో నడిపించే బాధ్యత న్యాయ వ్యవస్థ పైనే ఉందని ఉస్మానియా యూనివర్సిటీ లా డీన్ ప్రొఫెసర్ విజయలక్ష్మి , తెలంగాణ జుడిసియల్ అకాడమీ పూర్వ డైరెక్టర్ మంగారి రాజేందర్ అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి లోని బి.ఆర్ అంబేద్కర్ లా కళాశాల స్నాతకోత్సవం కళాశాల సెమినార్ హాల్ లో విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .న్యాయ విద్య పూర్తి చేసి పట్టాలు పొందడం ఆనందంగా ఉందని అన్నారు. సమాజంలో ముఖ్యమైన బాధ్యత చేపట్టబోతున్నారని, మంచి దారిలో నడిపించే బాధ్యత కూడా న్యాయ విద్య అభ్యసించిన వారిపైనే ఉందన్నారు. మంచి దారిలో నడిపించే బాధ్యత కూడా న్యాయ విద్య అభ్యసించిన వారిపైనే ఉందన్నారు. గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ ప్రియా ఐయ్యంగార్, అంబేద్కర్ విద్య సంస్థల సంయుక్త కార్యదర్శి పి.వి రమణ కుమార్, కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ విష్ణుప్రియ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన, కోఆర్డినేటర్లు డాక్టర్ ఏఈ పద్మజ, ఎం.శ్రీదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. పట్టాలు పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో ఆనంద ఆరాధన మధ్య కళాశాల స్నాతకోత్సవ సంబరాలు జరిగాయి.

## భాగ్యలక్ష్మిమందిరంలో మాజీ కార్పొరేటర్ పూజలు



పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ దంపతులు

**గన్‌ఫౌండ్రి,డిసెంబర్ 9ప్రభాతవార్త:** చారిత్రాత్మకమైన చార్మినార్ భాగ్యలక్ష్మిమందిరంలో మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్ గుప్త దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటి పూజారి దంపతులను శాలువ కప్పి సన్మానించారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### స్కైవాక్ నుంచి దూకి మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్యయత్నం

**ఉప్పల్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** మతిస్థిమితం సరిగ్గా లేని ఒక వ్యక్తి ఉప్పల్ చౌరస్తాలోని స్కైవాక్ నుంచి దూకి ఆత్మహత్యయత్నం చేసిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా సంగారెడ్డి భవానీనగర్‌కు చెందిన సోలిపేట యాదగిరి కుమారుడు ఎస్ఎ ప్రాన్సిస్ (34) మతిస్థిమితం సరిగ్గా లేక ఇబ్బంది పడుతున్నాడు. సోమవారం మధ్యాహ్నం ఉప్పల్ స్కైవాక్‌పైకి ఎక్కి ఎలబీనగర్ బస్టాప్ వద్ద కింద పడిపోయాడు. దీంతో అతని ఎడమ కాలుకు గాయమైనట్లు పోలీసులు తెలిపారు. అతని పరిస్థితి మెరుగ్గానే ఉందని, అతనికి మానసిక పరిస్థితి బాగలేదని, సరిగ్గా మాట్లాడడం లేదని తెలిపారు. దీనిపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### మద్యం మత్తులో స్నేహితుల మధ్య గొడవ.. కత్తితో దాడి..

**పేట్ బషీరాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

మద్యం మత్తులో పాతకక్షలను గుర్తు చేసుకుంటూ ఇద్దరు స్నేహితుల గొడవపడి, కత్తితో దాడి చేసిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ లావణ్య తెలిపిన వివరాల ప్రకారం జీడిమెట్ల గ్రామానికి చెందిన బాలపోగు ప్రేమ్, జాషువాలు స్నేహితులు. శుక్రవారం రాత్రి ఇద్దరు మద్యం సేవించిన అనంతరం పాతకక్షలను గుర్తు చేసుకొని ఇద్దరు మధ్య తిరిగి గొడవకు దారితీసింది. దీంతో జాషువా తన వెంట అప్పటికే తెచ్చుకొన్న కూరగాయలు కట్ చేసే కత్తితో ప్రేమ్ కడుపులో, కుడిచేతిపై పొడవడంతో తీవ్రంగా రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతుండగా స్థానికులు గమనించి హుటాహుటిన స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రేమ్ పరిస్థితి నిలకడగా ఉండడంతో జాషువాపై భాదితుడు ప్రేమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకొని పేట్ బషీరాబాద్ పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుండెపోటుతో స్టేషన్ మాస్టార్ మృతి

**తార్నాక, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** రైలులో బయలుదేరి నగరంలో శిక్షణకు వస్తున్న రైల్వేమాస్టర్ గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్ రాష్ట్రం నలంద జిల్లాకు చెందిన ఉమేష్ కుమార్(44) మహారాష్ట్ర మన్వాత్ రోడ్డు రైల్వేస్టేషన్లో స్టేషన్ మాస్టర్‌గా పనిచేస్తున్నాడు.సికింద్రాబాద్ మౌలాలీలో వారం పాటు శిక్షణ ఉండటంతో ముగ్గురు తోటి ఉద్యోగులతో కలిసి ఆయన బయలుదేరారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకోగా తోటివారు నిద్రలేపుతుండగా ఆయన అప్పటికే మృతి చెందాడు. దీంతో వారు గుండెపోటుతో మృతి చెందినట్లు జీఆర్పీ పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య, నలుగురు సంతానం ఉన్నట్లు సమాచారం.

## జెన్ఎఎఫ్ఏయు ఇంచార్జ్ విసి గంగాధర్‌ను కలిసిన బిసి ఉద్యోగుల సంఘం



గంగాధర్‌ను సన్మానిస్తున్న చంద్రశేఖర్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు రమాదేవితదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 9,ప్రభాతవార్త:** జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్, ఫైన్‌ఆర్ట్స్ యూనివర్సిటికి (జెఎన్ఏఎఫ్ఏయు) ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్‌గా నియమితులైన తోపరం గంగాధర్‌ను సోమవారం తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈమేరకు మాసబ్ ట్యాంక్‌లోని యూనివర్సిటీ కార్యాలయంలో సంఘం జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్‌గౌడ్, మహిళా అధ్యక్షులరాలు రమాదేవిల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం గంగాధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ గంగాధర్‌ను ఇంచార్జ్ విసిగా నియమించినందుకు సిఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఇన్చార్జి విసిగా కాకుండా పూర్తి బాధ్యతలు ఇవ్వవలసిందిగా సిఎం వంత్ రెడ్డిని బీసీ ఉద్యోగుల సంఘం తరపున విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.బిక్షపతి, ఐక్య కార్యాచరణ సమితి ఛైర్మన్ దీటి మల్లయ్య, కన్వీనర్ కైరంకొండ యాదగిరి, రాష్ట్ర నాయకులు కాపర్తి మోహన్ కృష్ణ, పాక దేవేందర్,పాక మధుసూదన్, ఉన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీలలో నాగార్జున స్కూల్ విద్యార్థులకు స్వర్ణ పతకాలు



విజేతలను అభినందిస్తున్న విట్టల్ రెడ్డి

**వనస్థలిపురం. డిసెంబరు. 9.ప్రభాతవార్త :** ఎల్బీనగర్ జోన్ పరిధిలోని నాగార్జున విద్యా సంస్థలకు చెందిన ఆర్ శాన్వి మరియు ఎల్ ప్రణవ్ మలేషియాలోని కౌలాలంపూర్ లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో భారత దేశం తరపున ప్రాతినిధ్యం వహించి రెండు స్వర్ణ పతకాలు, ఒక కాంశ్య పతకం సాధించి సత్తా చాటారు. 9వ అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ " కె. ఎల్ మేయర్స్ కప్ 2024" పోటీలలో రమావత్ శాన్వి నాయక్ 89 ఇయర్స్ కు చెందిన రెండు విభాగాల్లో ఒక స్వర్ణ పతకం, ఒక కాంశ్య పతకం సాధించింది. 12,13 ఇయర్స్ విభాగంలో ప్రణవ్ స్వర్ణ పతకం సాధించాడు. హస్తినాపురం డివిజన్ పరిధి సెంట్రల్ కాలనీలోని నాగార్జున మోడల్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి శాన్వి మరియు ఎల్ ప్రణవ్ లకు పుష్ప గుచ్చాలు బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా విఠల్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యా సంస్థ లో చదువుతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. విశాలమైన ఆట స్థలాలతో పాటు అన్ని క్రీడలకు ప్రత్యేక కోచ్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ఆసక్తి, నైపుణ్యాలు గుర్తించి వారిని ఆయా క్రీడలలో ప్రోత్సహిస్తున్నట్లు విఠల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల వైస్ ఛైర్ పర్సన్ జి. రజని విఠల్ రెడ్డి, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమార్ రావు, కరాటే డు అకాడమీ కోచ్ లు రాజా నాయక్, ఈశ్వర్ నాయక్, కిషోర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో అన్ని విధాలుగా అభివృద్ధి - చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి



కోట్ల శ్రీనివాస్ కు కేక్ తినిపిస్తున్న చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి

**మలక్ పేట ,డిసెంబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు. ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీభవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు అన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి పాటుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



మలక్ పేట మున్సిపల్ కాలనీలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్న పోల్కమ్ శ్రీనివాస్, వేమూరి రామ్ కోటేశ్వరరావు స్వాములు తదితరులు

**మలక్ పేట, డిసెంబరు 9, ప్రభాతవార్త:** మలక్ పేట మున్సిపల్ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పందాలరాజా వంశం స్వామి వారి శిష్యుడు శ్రీశ్రీ గిరిధర్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెమురి రాం కోటేశ్వరరావు గురువు స్వామి,శోభన్ గురుస్వామి, నాగరాజు గురుస్వామి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పోల్కం శ్రీనివాస్ గురు స్వామి లతో పాటు అనేకమంది అయ్యప్ప స్వాములు ఘనంగా మహా పడిపూజ నిర్వహించారు.

## ఫీజు కట్టలేదని హాల్‌టిక్కెట్లు నిలిపివేసిన స్కూల్ నిర్వహకులు



రామంతాపూర్ కాకతీయ స్కూల్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**ఉప్పల్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని కాకతీయ హైస్కూల్‌లో స్కూల్ పీజు కట్టలేదని విద్యార్థుల హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా నిలిపివేశారని ఆరోపిస్తూ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ రామంతాపూర్ కాకతీయ స్కూల్‌లో విద్యార్థులను వేధిస్తున్నారని, హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. స్కూల్‌లో క్వాలిఫైడ్ టీచర్లు లేరని వారు ఆరోపించారు. అనంతరం ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడి నిర్వహకులు పంపించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను దూషించిన వ్యక్తిపై కేసున మోదు

**హయత్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** ఆర్టీసీ డ్రైవర్ విధులను అడ్డగించి అతన్ని దుర్భషలాడడంతో పాటు బస్సు అద్దం ధ్వంసం చేసిన వ్యక్తిపై హయత్‌నగర్ పోలీసులు కేసునమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... హయత్‌నగర్ డిపో-2కి చెందిన ఆర్టీసీ బస్సు (ఏపి29జెడ్ 5462) సోమవారం ఉదయం 9.15 గంటలకు బాచారం నుంచి అఫ్జల్‌గంజ్‌కు హయత్‌నగర్ మీదుగా వెళ్తుండగా నితీష్‌రెడ్డి అనే వ్యక్తి హయత్‌నగర్ బస్టాండు వద్ద బస్సుకు అడ్డుగా వచ్చి డ్రైవర్ బీంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో గొడవకు దిగారు. కుంట్లూర్‌లో బస్సును ఆపుతుంటే ఎందుకు ఆపలేదని డ్రైవర్‌ను అసభ్య పదజాలంతో దూషిస్తూ తనతో పాటు తెచ్చుకున్న కర్రతో బస్సు ముందుభాగంలోని అద్దాన్ని ధ్వంసం చేశాడు. బస్సు డ్రైవర్ శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు





సలీం నగర్‌లో సోనియా గాంది చిత్రపటానికి పాలబిషేకం చేస్తున్న చేకోలేకార్ శ్రీనివాస్, చైర్మన్ చెకోలెకార్ లక్ష్మీ తదితరులు



ఉప్పల్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, రజితరెడి తదితరులు



మల్లాపూర్‌లో టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ బర్త్ డే కేకును కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి : చిత్రంలో తీగల అనితారెడ్డి, దేవ భాస్కర్‌రెడ్డి, అహ్మద్ బామ్ తదితరులు



బాలాపూర్ చౌరస్తాలో కేకు కట్ చేసి ప్రసంగిస్తున్న టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి: చిత్రంలో పల్లె పాండుగౌడ్, జంగయ్యగౌడ్, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, గంగమ్మ, అరుణ తదితరులు



బడంగ్‌పేట్ గ్రీన్‌రిచ్ కాలనీలో కేకు కట్ చేస్తున్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి: చిత్రంలో వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, అమృతానాయుడు తదితరులు



సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా చీరలు పంపిణీ చేస్తున్న కేఎల్ఆర్, భాస్కర్‌రెడ్డి, పున్నా గణేష్‌నేత

## అనుచరులను కాపాడుకోవడం కోసమే ఆర్ఎస్.ప్రవీణ్ ఆరోపణలు

**-సంబంధంలేని విషయంలో రాజకీయ రంగు పులుముతున్న ఆర్ఎస్.ప్రవీణ్**
**-మాపై దాడి జరిగింది న్యాయస్థానం వెళ్తాం**



వివరాలు వెల్లడిస్తున్న సామ రంగారెడ్డి, ధీరజ్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** బినామీ పేర్ల మీద ఉన్న కోట్లాది రూపాయల ఆస్తులను కాపాడుకోవడం కోసమే టిఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ రాజకీయ రంగు పులుముతున్నారని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మహేశ్వరం బిజెపి కన్వీనర్ ధీరజ్‌రెడ్డిలు ఆరోపించారు. సోమవారం ఆర్కేపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కాంట్రాక్ట్ పనులకు సంబంధించి ధీరజ్‌రెడ్డితో నేరుగా ఎటువంటి సంబంధం లేని హనుమయ్య అనే వ్యక్తి రెండు రోజుల క్రితం తన అనుచరులతో వచ్చి తన కార్యాలయంలోనే ధీరజ్‌రెడిపై దాడికి పాల్పడ్డాడని తెలిపారు. హనుమయ్య ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. అనేకమంది పెద్ద కాంట్రాక్టర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్న హనుమయ్య బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు బినామీ అని తెలిపారు. మర్రిపల్లి మండలం కుదబక్షుపల్లి గ్రామంలోని గిరిజనుల, దళితుల 750ఎకరాల భూములను హనుమయ్య కుటుంబ సభ్యులు కాజేశాడని,బువనగిరి జిల్లా రాజాపేట మండలంలో సుమారు 90ఎకరాల భూమిని ఎకరం రూ.10లక్షల చొప్పున అగ్రిమెంట్ చేసుకుని ఎకరం కోటి రూపాయల వరకు అమ్ముకుని యజమానిని హనుమయ్య మోసం చేశాడని ఆరోపించారు. ఆభూములు దళితులను, గిరిజనులను భయభ్రాంతులకు, మోసానికి గురిచేసి లాక్కున్నారని ఆరోపించారు. హనుమయ్య భూములు లాక్కోవడంతో కొందరు ఆత్మహత్య కూడా చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బిఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ బినామీ కావడం వల్లే హనుమయ్య అతని కుటుంబ సభ్యుల పేరుమీద వందలాది ఎకరాల స్థలాలు ఉన్నాయని ఆరోపించారు. వ్యాపార లావాదేవీలకు సంబంధించిన విషయంలో ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆగమేఘాల మీద రావడం తనపై నిరాధారమైన ఆరోపణలు చేయడమే కాకుండా బిజెపి పేరును వాడుకుంటూ పార్టీని బదనాం చేసే విధంగా ఆరోపణలు చేస్తూ బినామీలను కాపాడుకోవడం కోసం తాపత్రయ పడుతున్నారని తెలిపారు. పోలీసు ఉన్నతాధికారిగా పనిచేసిన ప్రవీణ్‌కుమార్ నిజానిజాలు తెలుసుకోకుండా కేవలం బినామీల పేరిట ఉన్న ఆస్తులను కాపాడుకోవడం కోసం మాత్రమే ప్రయత్నిస్తున్నారని, తనపై చేసిన ఆరోపణలకు సంబంధించి న్యాయస్థానాన్ని ఆశ్రయించి పరువు నష్టం దావా వేస్తామన్నారు. సీతారామ ప్రోజెక్ట్‌కు కెనాల్ బ్లాస్టింగ్ కాంట్రాక్టు హనుమయ్యది కాదని, వేరొకరికి హనుమయ్య సబ్‌కాంట్రాక్టర్ మాత్రమే అని, హనుమయ్య వాళ్లు ఇచ్చిన సబ్‌కాంట్రాక్టు పని పూర్తి చేయకుండానే బిల్లు కావాలంటూ హనుమయ్యే నా కార్యాలయంలోకి మరో ఐదు ఆరుగురితో కలిసి చొరబడి నాపై దాడికి దిగాడని, ఇద్దరి మధ్య తోపులాట జరగడంతో వెంటనే చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఫోన్ ద్వారా తనను బెదిరించిన పూర్తి వివరాలను పోలీసులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు రంగ నరసింహగుప్తా, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, పిట్ట ఉపేందర్‌రెడ్డి, ముంత రాములుయాదవ్ పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై నాచారం పిఎస్‌లో ఫిర్యాదు





నాచారం పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వెలమ అసోసియేషన్ నాయకులు

**నాచారం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** వెలమ సామాజిక వర్గంపై వివాదాస్పద వాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ నాయకులు నాచారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శంకర్ వాఖ్యలను నిరసిస్తూ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదట నాచారంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ర్యాలీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని ఇన్స్‌పెక్టర్ రుద్వీర్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, బిజెపీ నాయకులు ఎం.నవీన్ రావు, కోషాధికారి ఎం.కిషన్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ తమ సామాజిక వర్గం పై అసభ్య పదజాలంతో దూశిస్తూ వెలమ కులస్తులను అంతుచూస్తానని బెదిరించడం ఆయన అహాంకారానికి నిదర్శనం అన్నారు. ఆయనపై కాంగ్రెస్ అదిష్టానం చర్యలు తీసుకోవాలని, పోలీసు ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శంకర్ వాఖ్యల వల్ల మా మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఆయన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయనపై విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వై.సత్యనారాయణ రావు,శ్యాంసుందర్ రావు, కొండల్‌రావు, రాజేందర్ రావు, ఆర్.వి రాజేశ్వర్ రావు, ఎం.నవీన్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ మహా సమ్మేళనం విజయవంతం చేయాలి : సుశీల్‌కుమార్



బ్రాహ్మణ మహాసమ్మేళనం పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం, బ్రాహ్మణుల ప్రగతి కోసమే నిర్వహించబోయే బ్రాహ్మణ మహాసమ్మేళనానికి యావత్ బ్రాహ్మణులు హాజరుకావాలనిఅసోసియేషన్ అధ్యక్షులు బీఆర్‌వి.సుశీల్‌కుమార్, ప్రధానకార్యదర్శి వింజమూరి సుధాకర్ కోరారు. బ్రాహ్మణ్స్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన ఆబిడ్స్‌లోని రాఘవరత్న టవర్స్‌లోని మైనింగ్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించే నిర్వహించే బ్రాహ్మణ మహాసమ్మేళనానికి సంబంధించిన పోస్టర్లు సోమవారం కొత్తపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు29న రవీంద్రభారతిలో మహా సమ్మేళనం కూడా నిర్వహిస్తున్నామన్నారు. అసోసియేషన్ గౌరవఅధ్యక్షులుగా, మార్గదర్శకులుగా ఉన్న తెలంగాణా ఐటీ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆలోచనలు, సలహాలు, పర్యవేక్షణలో ఈ మహాసమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూపదీప నైవేద్య పథకం సంఘం అధ్యక్షులు వాసుదేవశర్మ,బ్రాహ్మణ సంఘం నాయకులు పోచంపల్లి రమణారావు, కోశాధికారి విద్యావతి, రాంచందర్‌రావు, విష్ణుదాస్ శ్రీకాంత్, డాక్టర్ ప్రియదర్శిని, వేదాంతం పవన్‌కుమార్, పెండ్యాల వైద్యనాథ్‌రావు, భానుశర్మ, మధుసూదన్‌రావు, వాణి తదితరులు పాల్గొన్నారు.

### డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి : రజిత రెడ్డి



ఉప్పల్ శ్రీనగర్‌కాలనీలో డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ శ్రీనగర్‌కాలనీలో చేపడుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ చౌరస్తా, చిలుకానగర్ రహదారిలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డితో కలిసి పనులు పరిశీలిం చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, దశల వారిగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామన్నారు. డ్రైనేజీ నిర్మా ణ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రజ లకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు సల్ల ప్రభాకర్‌రెడ్డి, గుల్లపల్లి నాగరాజు, కర్రె శ్రీనివాస్, గౌరిగె ఐల య్య, టి.బాల్‌రెడ్డి, సుధీర్‌కుమార్, నరసింహాగౌడ్, పోచయ్య, నవీన్, హరిబాబు, బాలు, క్రాంతి, బాలు, రమేష్, వేణు, నర్సింగ్‌రావు, మహేందర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### సిఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఎంతో మేలు



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఛైర్‌పర్సన్

**హయత్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ పండుగుల జయశ్రీరాజు అన్నారు. ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డులకు చెందిన లబ్ధిదారులకు ఆమె సోమవారం చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హులైన లబ్ధిదారులు సీఎం రిలీఫ్‌ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పార్టీలకు అతీతంగా అర్హులను గుర్తించి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అవసరమైన మేర వైద్య ఖర్చులను అందించేందుకు తోడ్పాటును అందిస్తామని వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాశం అర్చన దామోదర్, నాయకులు వద్దేపల్లి విజేందర్‌రెడ్డి, కందాడ సుప్రసేనారెడ్డి, మోతె రామలింగం పాల్గొన్నారు.

### డెక్కన్ స్ప్రింగ్ స్కూల్లో సందడిగా క్రీడా పోటీలు

**నాచారం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమైనవని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ కె.నవనీతరావు పేర్కొన్నారు. నాచారం రాఘవేంద్రనగర్‌లోని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కుల్లో ఒలంపిక్ టోర్నీ పేరుతో వార్షిక క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా స్కూల్ చైర్మన్ కె.నవనీతరావు పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు ప్రణాళికతో ముందుకెళ్లుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ సంస్థలు సన్ పవర్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన కరాటే పోటీల్లో స్వర్ణ, రజితం, కాంస్య పథకాలు గెలిచిన విద్యార్థులకు అందించారు. ప్రీ...ప్రైమరీ విద్యార్థులు తమ ఆటలతో అందరిరిని అబ్బురపరిచారు. ఇలాంటి క్రీడా పోటీలులను స్కూల్ యాజమాన్యం పెద్ద ఎత్తున చేపట్టబోతుందని ప్రిన్సిపల్ సుమమెనన్ పేర్కొన్నారు.

### డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



పోస్టర్‌ను విడుదల చేస్తున్న కళాశాల ప్రిన్సిపల్

**హయత్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని హయత్‌నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.పి. సురేష్‌బాబు అన్నారు. తెలంగాణ ప్రభుత్వ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాంటీనార్కోడిక్స్ బ్యూరో రూపొందించిన పోస్టర్లను కళాశాల ప్రిన్సిపల్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇంటర్మీడియెట్ విద్య విద్యార్థులకు ఎంతో కీలకమని క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థానాలకు చేరడం ద్వారా కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు మారకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రతిఒక్కరు పాటుపడాలన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి,అకాడమిక్ కోఆర్డినేటర్ డా. వి.నరసింహ, కళాశాల అధ్యాపకులు డి.మధు, డా. ఇందిర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా.ఇ.యాద గిరి రెడ్డి,డా.ఎస్.శారదాదేవి, డా.యాదయ్య, ఫిజికల్ డైరెక్టర్ డా.అనిత,లైబ్రేరియన్ డా.ఎ.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు

## కబ్జాలతో బడంగ్‌పేట్ కార్పొరేషన్‌ను భ్రష్టు పట్టించారు : రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి



పార్కు స్థలాల జాబితాను చూపుతున్న రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** పార్కు స్థలాల కబ్జాలతో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పేరును ప్రజాప్రతినిధులు, అధికారులు భ్రష్టుపట్టించారని కార్పొరేషన్ బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి ఆరోపించారు. కార్పొరేషన్‌లోని గాయత్రీ హిల్స్ కాలనీలో పార్కు స్థలంలో జరుగుతున్న నిర్మాణాల వద్ద ఆయన పలువురితో కలిసి కార్పొరేషన్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద కార్పొరేషన్‌లో పార్కు స్థలాలకు సంబంధించిన జాబితాను సేకరించామనీ అయితే వాటిలో చాలా వరకు కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారుల అవినీతి వల్ల అన్యాక్రాంతం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆక్రమ ఇల్లో అందరి పాత్ర ఉందని ఆయన స్పష్టం చేశారు. తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయనీ వాటితో త్వరలో హైడ్రాకు ఫిర్యాదు చేస్తామనీ అదే విధంగా కార్పొరేషన్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.

### మేస్త్రీ అదృశ్యం

**హయత్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** పనికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన వ్యక్తి కన్పించకుండా పోయిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... హయత్‌నగర్ డివిజన్ కట్టమైసమ్మ కాలనీకి చెందిన ఐనల యాకయ్య(33) వృత్తిరిత్యా మేస్త్రీ. ఈనెల 5న మేస్త్రి పనికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన అతను రాత్రయినా ఇంటికి తిరిగి రాలేదు. తెలిసిన వాళ్లు, స్నేహితులను వాకాబు చేసిన ఆచూకీ తెలియరాలేదు. దీంతో అతని భార్య రమాదేవి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి తరలివెళ్లిన ఉప్పల్ నేతలు



బిఆర్ఎస్ పార్టీ ఆఫీసు ప్రారంభోత్సవానికి ర్యాలీగా తరలివెళుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీత, దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, దేవేందర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** నగరంలోని గండి మైసమ్మ వద్ద బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంతోపాటు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం నుంచి పలువురు పార్టీ నేతలు ర్యాలీగా తరలివెళ్లారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పసుల ప్రభాకర్‌రెడ్డి, ఎదుల కొండల్‌రెడ్డి, మేకల మల్లికార్జున్‌గౌడ్, సర్వ బాబుయాదవ్, జెట్ట కిషోర్, అన్య బాలకృష్ణ, మేకల మధుసూధన్‌రెడ్డి, పిల్లి నాగరాజు తదితరులు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సబబు కాదన్నారు. తెలంగాణలో తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

### శ్రీసీతారామ కాలనీ అధ్యక్షుడిగా సతీష్ జనార్ధన్ ఎన్నిక



అధ్యక్షునిగా ఎన్నికైన సతీష్ జనార్ధన్

**సరూర్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లుఒని శ్రీ సీతారామ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా సతీష్ జనార్ధన్ ఎన్నికయ్యారు. కాలనీలో జరిగిన సర్వసభ్య సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో అధ్యక్షునిగా సతీష్ జనార్ధన్, ఉపాధ్యక్షునిగా ఎ.శ్రీనివాస్, కోశాధికారిగా టి.వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శిగా వి.రాజవంశీ కిరణ్, సంయుక్త కార్యదర్శిగా కె.గౌతమ్‌రావు, మీడియా కన్వీనర్‌గా బి.వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా వి.స్వాతి, టి.ఫణీంద్ర, సలహాదారునిగా టిఎస్ రాఘవచార్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సతీష్ జనార్ధన్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

### అల్మాస్‌గూడ ఓల్డ్ విలేజ్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభించిన మేయర్ పారిజాత: చిత్రంలో కార్పొరేటర్ పద్మ అయిలయ్య యాదవ్ తదితరులు

**సరూర్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 2వ డివిజన్ అల్మాస్‌గూడ పాత గ్రామంలో సోమవారం స్థానిక కార్పొరేటర్ జెనిగె పద్మా అయిలయ్య ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో డిఇఇ జ్యోతిరెడ్డి, ఎఇఇ వినీల్‌గౌడ్, గ్రామ నాయకులు నవారు మల్లారెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, రామిడి వీరకర్ణారెడ్డి, రామిడి మహేందర్‌రెడ్డి, దిండు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

### తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు తరలిన నాయకులు, డ్వాక్రా మహిళలు



జెండా ఊపి డ్వాక్రా మహిళల బస్సును ప్రారంభిస్తున్న మేయర్

**సరూర్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం వద్ద ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో పాటు అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక గ్రూపుల మహిళలు తరలివెళ్ళారు. నియోజకవర్గ ఇంఛార్జి కెఎల్ఆర్ ఆధ్వర్యంలో తుక్కుగూడ క్యాంపు కార్యాలయం నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్ళాయి. అదే విధంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి జెండా ఊపి స్వయం సహాయక గ్రూపు మహిళలను తరలించే బస్సులను ప్రారంభించారు.